


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 312, పేజీలు - 08

మంగళవారం, ఏప్రిల్ 1, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ ట్విస్ట్

**- ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు - కార్యవర్గం, నామినేటెడ్ పోస్టులపై హైకమాండ్ తుది కసరత్తు**

**- వ్యూహాత్మక నిర్ణయాల దిశగా మంత్రివర్గ విస్తరణ - తుది జాబితా పైన పార్టీలో ఉత్కంఠ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ మంత్రివర్గ విస్తరణ వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 2వ తేదీ సాయంత్రం లేదా 3వ తేదీ ఉదయం మంత్రివర్గ విస్తరణ జరగనుంది. ఈ మేరకు గవర్నర్ కు ముఖ్యమంత్రి రేవంత్ సమాచారం ఇచ్చారు. ఢిల్లీలో మంత్రివర్గ కూర్పు పై పరిణామాలు వేగంగా మారుతున్నాయి. మంత్రులుగా అవకాశం రాని వారి విషయం పైన తుది కసరత్తు జరుగుతోంది. ఇదే సమయంలో హైకమాండ్ కొత్తగా మంత్రుల విషయంలో తాజా నిర్ణయం సంచలనంగా మారుతోంది.

**- వీరికి ఖాయమా.?**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విస్తరణలో భాగంగా నాలుగు మంత్రి పదవులు భర్తీ చేయాలని నిర్ణయించారు. మంత్రుల పేర్లు ఖరారు తరువాత అవకాశం రాని వారు తీసుకునే నిర్ణయాలు ఏ విధంగా ఉంటాయో అంచనా వేస్తోంది. అందులో భాగంగానే ఒకటి, రెండు స్థానాలు ఖాళీగా ఉండేలా ఆలోచన చేస్తోంది. నాలుగు స్థానాలు మాత్రమే భర్తీ చేయాలని భావిస్తోంది. మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న ఆరు స్థానాలకు 30 మంది పోటీపడుతున్నారు. పార్టీ ముఖ్య నేతల నుంచి మంత్రి వర్గంలో అవకాశం కల్పించటం పైన పార్టీ నాయకత్వం పేర్లు సేకరించింది.

**- తుది కసరత్తు**

అందులో భాగంగా సీఎం ఇచ్చిన జాబితాలో సుదర్శన్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, గడ్డం వివేక్ పేర్లు ఉన్నట్టు పార్టీలో ప్రచారం సాగుతోంది. వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, దొంతి మాధవ రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు పేర్లు పరిశీలన లో ఉన్నాయి. ఒక వేళ మంత్రివర్గ విస్తరణలో అయిదో స్థానం భర్తీ చేస్తే మైనార్టీ వర్గానికి దక్కనుంది. మైనార్టీ కోటాలో ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ కు చోటు దక్కే అవకాశం ఉంది. అయితే, జాబితాలో ఇంకా మార్పులు చేర్పులు కొనసాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. పార్టీలో మంత్రి పదవి ఆశిస్తున్నవారు ఢిల్లీలోని పార్టీ ముఖ్య నేతలను కలుస్తున్నారు. అవకాశం కోసం తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి వర్గ విస్తరణతో పాటుగా పీసీసీ కార్యవర్గం, నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ హైకమాండ్ తుది కసరత్తు చేస్తోంది.

2లో..

## మయన్మార్‌లో 2 వేలు దాటిన భూకంప మరణాలు

- భూకంప ప్రభావంతో నేలమట్టమైన భవనాల వద్ద శిథిలాల తొలగింపు
- ఇప్పటి వరకు 2,056కు చేరుకున్న మృతుల సంఖ్య
- 3,900 మంది గాయపడినట్లు ప్రకటించిన సైనిక ప్రభుత్వం



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మయన్మార్ వరుస భూప్రకంపనలతో భయంకరమైన పరిస్థితులను ఎదుర్కొంటోంది. భూకంపం ధాటికి భవనాలు నేలమట్టమై, శిథిలాల మధ్య సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే మృతుల సంఖ్య 2,056కి చేరుకోగా, గాయపడిన వారి సంఖ్య 3,900 దాటింది. ఇంకా 270 మంది గల్లంతయ్యారని మయన్మార్ సైనిక ప్రభుత్వం ప్రకటించింది. ఒకవైపు మృతదేహాలు బయటపడుతుండగా, మరోవైపు ఆస్పత్రులు గాయపడినవారితో కిక్కిరిసిపోతున్నాయి.

2లో..

## సన్న బియ్యానికి డబ్బులు ఇచ్చేది కేంద్రమే

**- ప్రధాని మోదీ ఫొటో ఎక్కడంటూ బండి సంజయ్ ఆగ్రహం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ఉగాది పండుగ నాడు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించింది. ఏప్రిల్ నుంచి రేషన్ దుకాణాలలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే కాంగ్రెస్ పార్టీకి కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వం ఇవ్వనున్న సన్న బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వం రూ. 10 వేల కోట్లు ఇస్తుందని ప్రూవ్ చేస్తా అన్నారు. ఈ పథకానికి సంబంధించి రేవంత్ రెడ్డి ఫోటో పెట్టవద్దని మేం అనలేదు కానీ అంత పెద్ద కార్యక్రమంలో ప్రధాని మోదీ ఫోటో ఎందుకు పెట్టరు? అని ప్రశ్నించారు. హుజూర్ నగర్ లో ఆదివారం నిర్వహించిన అంత పెద్ద కార్యక్రమంలో కనీసం కేంద్రం సహకరిస్తోందని చెప్పలేకపోయారు.

2లో..

## విశాఖ స్టీల్ ప్లాంట్కు అవసరమైన సాయం అందిస్తాం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** విశాఖ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఈ మేరకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందించేందుకు అడుగులు వేస్తున్నాయి. దీనిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, ఆ శాఖ అధికారులు సమావేశమయ్యారు. ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీ ప్రకటన, అనంతరం పరిణామాలు, ప్లాంట్ పురోగతి, బ్లాస్ట్ ఫర్నేస్‌లపై వారు చర్చించారు.

2లో..



## అలకలు మాని, పార్టీ కోసం పనిచేయండి

**- టీడీపీ నేతలకు నారా లోకేష్ క్లాస్**



అమరావతి (ప్రశ్న న్యూస్) అలకలు మాని నాయకులు పార్టీకోసం పనిచేయాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టీడీపీ నేతలకు క్లాస్ పీకారు. యలమంచిలిలో ఒక కార్యక్రమానికి హాజరైన లోకేష్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ " మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి, మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధసంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తిచేస్తాం అన్నారు. 'మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. వైసీపీ అధినేత జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి " అని పిలుపునిచ్చారు. అలాగే " రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలి, పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్ టిపిసి, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాధలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళ్తాయి, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాల" ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఇటీవల " నేను ఢిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను, అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. 5లక్షలు చేయలేకపోతున్నాం, కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు, ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్, యలమంచిలి నియోజకవర్గంలో 41వేలసభ్యత్వం చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ %-% భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారివివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టిడిపిలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం, ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం, కష్టపడి పార్టీకోసం పనిచేయండి.

2లో..

## ఆఫ్ షోర్ మైనింగ్ టెండర్లు రద్దు చేయండి

2లో..



## స్పెషల్ ఫ్లైట్ లో ముంబాయికి కొడాలి నాని

2లో..



## హెచ్‌సీఏ, సన్ రైజర్స్ వివాదం

**- రేవంత్ రెడ్డి ఆగ్రహం, విచారణకు ఆదేశం**

2లో..



## పశ్చిమ హైదరాబాద్ ఢిల్లీలా కాలుష్య ప్రాంతంగా మారే ప్రమాదం

**- హెచ్‌సీయూపై కేటీఆర్**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తొలిదశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కేటీఆర్. దేశవిదేశాలల్లో పేరు ప్రఖ్యాతలు సాధించిన అనేమందిని తీర్చిదిద్దిన హెచ్ సీయూ దేశానికి తలమానికంగా మారిందని, ఇప్పుడు వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలతో అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి, వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని, ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఎందుకు ఇంత ఆరాటపడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

2లో..



## హైదరాబాద్ ఓఆర్ఆర్‌పై టోల్ ఛార్జీలు పెంపు

**- నేటి నుంచి అమల్లోకి**

2లో..




## హైదరాబాద్ లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

**- రేవంత్ రెడ్డి తో వాన్‌గార్డ్ సీఈఓ భేటీ**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణకు మరో అంతర్జాతీయ సంస్థ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉంది. ప్రపంచంలోని ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ 'వాన్‌గార్డ్' హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. వాన్‌గార్డ్ మన దేశంలో నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయనున్నట్టు ఆ సంస్థ ప్రకటించింది. వాన్‌గార్డ్ గ్రూప్ సీఈఓ సలీం రాంజీ , ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్ , జీసీసీ – వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా

2లో..

## ఆపరేషన్ కగార్ ఎఫెక్ట్

**- తెలంగాణ మావోయిస్టు అగ్రనేత రేణుక హతం**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో పలువురు

2లో..

## 'రాజీవ్ యువ వికాసం పథకం' పకడ్బందీగా అమలు చేయండి

**- ఏప్రిల్ 14వ తేదీ వరకు గడువు పొడిగింపు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం దరఖాస్తు గడువును పొడిగించింది. గతంలో ఏప్రిల్ 5వ తేదీ వరకు ఉన్న గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ పథకం అమలు తీరుపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మాట్లాడారు. పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పలువురు

2లో..

# యూనివర్సిటీ లలో సమస్యల పట్ల మావోయిస్టుల ప్రకటనపై అనుమానాలు

**- యూనివర్సిటీ లలో కంటే సమాజంలో చాలా పెద్ద సమస్యలు వాటిపై స్పందించి పోరాటాలు చేయండి**

**- విద్యార్థులు ప్రజాస్వామ్య పద్ధతులలో పోరాడి వారి హక్కులు సాధించుకుంటారు**

**- ఓయూ బహుజన విద్యార్థి సంఘాలు**



ఓయు(ప్రశ్న న్యూస్) ఉస్మానియా యూనివర్సిటీ లో వీసీ, రిజిస్ట్రార్ విద్యార్థులు అధ్యాపకుల పై విధించిన ఆంక్షల సర్కులర్ల పై మావోయిస్టు రాష్ట్ర నాయకులు జగన్ పేరుతో కొన్ని దినపత్రికల్లో వచ్చిన వార్తలపై బహుజన స్టూడెంట్ జాక్ చైర్మన్%డ% బీఎస్ఎఫ్ రాష్ట్రఅధ్యక్షుడు వేల్పుల సంజయ్ అనుమానాలు వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియాతో ఓయూలో మాట్లాడుతూ గత వీసి హయాంలో వెలువడిన ఈ సర్కులేషన్ ని తిరిగి విడుదల చేశామని ఓయూ అధికారులు స్పష్టం చెబుతున్నారు. గతంలో అనేక సమస్యలపై స్పందించని మావోయిస్టు పార్టీ నేతలు ఈ చిన్న సమస్యపై స్పందించడం నమాశక్యంగా లేదని పేర్కొన్నారు. ఓయూలో ఉద్యమాలు చేయకుండా ఉద్యమాలు చేసే విద్యార్థులకు మావోయిస్టుల ముద్ర వేసేందుకు ప్రభుత్వం పోలీసులచే ఇలాంటి ప్రకటన ఇప్పించినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మావోయిస్టులు అంటే విద్యార్థులను భయభ్రాంతులకు గురి కావాలని పథకం ప్రకారం ఇలాంటి స్టేట్మెంట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఓయూలో ప్రస్తుతం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు మాత్రమే చదువుతున్నారని అలాంటప్పుడు విద్యార్థుల సమస్యలను వాళ్లే పరిష్కరించుకోగలరని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో ఇంతకన్నా పెద్ద సమస్యలు ఉన్నాయని మావోయిస్టులు వాటిపైన స్పందించాలని కోరుతున్నాను. సర్కులర్ ను వెనక్కి తీసుకునేంత వరకు ఈ మూర?పు వీసీ ప్రొ. కుమార్, రిజిస్ట్రార్ ప్రొ. నరేష్ రెడ్డి లకు తగిన విధంగా బుద్ధి చెప్పి విద్యార్థులు అధ్యాపకుల పట్ల వారు అనుసరిస్తున్న విధానాలు, అణచివేతలను ప్రజాస్వామిక పోరాటాల ద్వారా ఈ సమాజానికి తెలియజేసి అధికారుల తప్పిదాలను ఎండగట్టి సర్కులర్ లను వెనక్కి తీసుకునే విధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తామన్నారు.

## హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం

**- యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారు**

**- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల**



**హైదరాబాద్** ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలు, హెచ్ సీయూలో భూముల వేలం ప్రక్రియ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. యూనివర్సిటీ భూములను కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పథకాన్ని రూపొందించారని అందులో భాగంగానే యూనివర్సిటీలో ఘోరమైన నిరంకుశ పాలన కొనసాగుతున్నదని మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. నేటి పాలకుల విధానాల వలన మునుపెన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది.రాజ్యాంగం కల్పించిన చట్టబద్ధతను పట్టించుకోకుండా 400 ఎకరాల భూమిని అమ్మకానికి పెడుతున్నారు. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజిస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేధాజ్ఞలు విధించారని ఆరోపించింది.ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తు ను నాశనం చేస్తాయని పేర్కొంది. విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పొరేట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది.నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ధ్వజమెత్తింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

## జ్యువెలరీ స్టోర్ను ప్రారంభించిన అనన్య నాగళ్ల


**హైదరాబాద్** హైదరాబాద్ కేపీహెచ్బీ కాలనీ ఫేజ్-3లో అధర్వ జ్యువెలరీ స్టోర్ను ప్రముఖ సినీ నటి అనన్య నాగళ్ల ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్టోర్ యజమానురాలు రాధికతో కలిసి అనన్య నాగళ్ల అక్కడి ప్రత్యేక డిజైన్లను పరిశీలించి, కొన్ని ఆభరణాలను ధరించారు.ఈ సందర్భంగా రాధిక మాట్లాడుతూ, "మా అధర్వ జ్యువెలరీలో క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తూ, 916 హాల్మార్క్ జువెలరీనే విక్రయిస్తున్నాం. కస్టమర్ సంతృప్తి మా లక్ష్యం" అని తెలిపారు. అంతేకాకుండా, నూతనంగా ప్రారంభించిన ఈ స్టోర్ను ప్రతి ఒక్కరూ సందర్శించి, తాజా కలెక్షన్ను కొనుగోలు చేయాలని ఆమె ఆకాంక్షించారు.

## రియల్ ఎస్టేట్ పేరుతో టోకరా

**యాదాద్రి** యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలం బసవపురం గ్రామంలో ఎస్ఎల్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ పేరుతో 5 వందల మంది బాధితులకు టోకరా జరిగింది. అంతేకాకుండా ఎస్ఎల్ఎన్ఎస్ రియల్ ఎస్టేట్ ఎండి జనార్ధన్ రెడ్డి, మరి కొంతమంది డబ్బులు మూఠ గట్టుకొని పరారయ్యారు. ఈ విషయం పై తెలంగాణ రియల్ ఎస్టేట్ సఫరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లూరు శ్రీనివాసరావుతో బాధితులు కలిసి తమ గోడును ఎల్లబోసుకున్నారు. హైదారాబాద్ ఇందిరా పార్క్ లో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బసవపురం గ్రామంలో సర్వేనెంబర్ 46 నుండి 52, మరియు 379 నంబర్లలో గల భూములను 2008వ సంవత్సరం బండారి జనార్ధన్ రెడ్డి గ్రామస్తులు దగ్గర 67 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిలో 9 వందల ప్లాట్లను చేశాడు. 5 వందల మంది కొనుగోలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ధరణి పేరుతో అక్కడి గ్రామస్తులు రైతు భరోసా పేరుతో మరోమారు తమ భూములను వారి పేరిట మార్చుకున్నారు.దీంతో ఆ భూమిలో ప్లాట్లను కొన్న ప్లాట్ ల యజమానులు అక్కడికి వచ్చి చూశాక రియల్ ఎస్టేట్ వారు పాతిపెట్టిన నంబర్ బండలను తీసివేయడంతో ఆందోళనకు గురయ్యారు. సదరు వారు ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్లను కలిసి తమ గోడును వెళ్ళ బోసుకున్నారు. దీంతో అధికారులు చేసేది ఏమీ లేక చేతులెత్తేసారని తెలిపారు.

కొల్లూరు శ్రీనివాస్ రావు బాధితులకు చేసిన మోసాన్ని ఎండగట్టడం కోసమే నడుం బిగించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ప్రజలను ఎంతవరకు మోసగిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారుల వైపు మొగ్గు చూపడంపై మండిపడ్డారు. బాధితులకు అన్ని విధాలుగా తగిన సహాయ సహకారాలను అందించి తిరిగి వారికి ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీనిచ్చారు. ఇలాంటి ఘాతుకానికి పాల్పడిన రియల్ ఎస్టేట్ ఎండిని మరికొంత మందిని త్వరలో పసిగట్టి వారిని ఎండ గట్టడం జరుగుతుందని తేల్చి చెప్పారు.

## లక్నోలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఒగ్గు కళ ప్రదర్శన ఇచ్చిన తాడిజెర్రి ఒగ్గు కళాకారులు



**చొప్పదండి** తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు తెలుగు అసోసియేషన్,లక్నో సంయుక్త ఆధ్వర్యంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో ఐత్ ఖండే సంస్కృతి విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన ఉగాది వేడుకలలో భాగంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం తాడిజెర్రికి గ్రామానికి చెందిన మల్లిఖార్జున ఒగ్గుకళా సేవా సమితి - తాడిజెర్రి ఒగ్గుకళాకారులు అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినట్లు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కే.రవీందర్ నాయక్, ఐ ఏ ఎస్,గురు ప్రసాద్ ఐ ఏ ఎస్,తెలుగు అసోసియేషన్ - లక్నో సంస్థ అధ్యక్షులు డి ఎన్ రెడ్డి, కళాకారులను మెమోంటో మరియు సర్టిఫికేట్స్ తో సన్మానించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మనింటి మట్టి కళారూపం ఒగ్గుడోలు ప్రదర్శనకు అవకాశం కల్పించిన కళా బంధు, కళాకారుల పెద్దన్న,తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ సర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంట మహేందర్, ఈరి గణేష్,గడ్డం రాము,మేకల ప్రశాంత్, నాగం మొగ్గయ్య,పోలె అనిల్,పోలె శ్రీకాంత్, బండారి విజయ్,పోలె శివ కుమార్ తదితర కళాకారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు

**- రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి**

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**వేములవాడ** దాదాపు ఒక కోటి 36 లక్షల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్ సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలకు భూమి పూజ. హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజలు చిరు వ్యాపారులకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు అల్లా మార్గ దర్శకం కావాలి

**- మౌలి సాబ్ సద్దాం హుసేన్**




**కౌతాళం** ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరు అల్లాహ్ మార్గదర్శకం కావాలని భక్తి భావంతో నడవాలని ప్రతిరోజు ఐదు పూటల నమాజ్ చేయాలనీ రంజాన్ పవిత్ర మాసంలో కఠిన ఉపవాసం చేస్తూ ఆకలి బాధలను తెలియ జేస్తూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష ఉండాలని మౌలి సాహెబ్ సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభ సందర్భంగా ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు ప్రత్యేక ఫాతిహాలు నిర్వహించారు వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు జగాత్. ఫిత్ర దాన ధర్మాలు చేస్తే పదింతాలు అల్లా ప్రార్థిస్తారని సూచించారు. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు అల్లా మార్గంలో నడుస్తూ ఉపవాస దీక్ష చేస్తూ భగవంతుని వేడుకోవాలని తమ కష్టాలను దూరం చేస్తూ సుఖసంతోషాలు ఇవ్వాలని ప్రార్థించాలని కోరారు. ప్రత్యేక ఫాతిహాలు అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.కుంటానుహాల్. బాధినేహాల్, సులేకేరి, రౌడూర్ గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## బద్వేల్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

**బద్వేలు** పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా బద్వేల్ పట్టణం స్థానిక సిద్ధవటం రోడ్డు లో ఉన్న ఈద్గా లో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు జరుపుకున్నారు. 30 రోజుల ఉపవాసాల అనంతరం రంజాన్ పండుగను నేడు జరుపుకోవడం విశేషం. మత ప్రవక్త వారికి దైవ సందేశం అందించారు. అనంతరం వారు ఒకరికీ ఒకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## నాచారం పారిశ్రామిక వాడలో అగ్ని ప్రమాదం

**నాచారం** నాచారంలోని పారిశ్రామిక వాడలో స్వల్ప అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆరిజెన్ పరిశ్రమకు చెందిన స్క్రాప్ తగలబడడంతో అగ్నిప్రమాదం సంభవించింది. అగ్ని ప్రమాదం దాటికి మంటలు ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాద సమయంలో మీడియా కవరేజ్ కోసం వెళ్ళిన మీడియా ప్రతినిధులను కంపెనీ యాజమాన్యం అనుమతించకపోవడం గమనార్హం.

## ముగిసిన జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

**- ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా**

**- హైదరాబాదులో ఆసియా కరాటే ఛాంపియన్ షిప్ నిర్వహిస్తాము**

**- తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు డపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**



**హైదరాబాద్** హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు జరిగిన కరాటే పోటీలు ఈరోజు ముగిసాయి. ముగింపు వేడుకల్లో తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ లోనే నిర్వహించబోతున్నామని తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులు అయ్యేటట్లు ఆరోగ్యవంతమైన సమాజం క్రీడా మైదానం నుండే ప్రారంభమవుతుందని ఆలోచనతో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు సీఎం రేవంత్ గారి ప్రోత్సాహంతో గత ఏడాది కాలం నుండి తెలంగాణ రాష్ట్రం అనేక జాతీయ అంతర్జాతీయ పోటీలకు ఆతిథ్యం ఇచ్చిందని, రానున్న రోజుల్లో మరిన్ని వేడుకలకు తెలంగాణ వేదిక కాబోతుందని అన్నారు.2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ హైదరాబాదులో నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు.ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా నాలుగు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో28 రాష్ట్రాలతో పాటు ఆర్మీ, పారా మిలటరీ విభాగాలకు చెందిన మొత్తం 36 జట్లు పాల్గొనగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా ఢిల్లీ మధ్యప్రదేశ్ హర్యానా జట్లు నిలిచాయి.విజేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భారత్ శర్మ కార్యదర్శి సంజీవ్ జాంగ్ర లు బహుమతులు అందజేశారు

**సీఎం సందేశంః:** ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశాన్ని పంపారు విజేతలకు, పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు తన అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ, జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారులు తరచుగా రావడం తెలంగాణ ఆతిథ్యాన్ని క్రీడాకారులు అందుకోవడం తమకి ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన అన్నారు.

బడ్జెట్ లో క్రీడలకు తగినన్ని నిధులు కేటాయించి ప్రోత్సహిస్తున్నామని చెప్పిన సీఎం,స్పోర్ట్స్ యూనివర్సిటీ యువతకు, క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కరాటే ఇండియా అధ్యక్షులు భారత్ శర్మ, నిర్వాహకులు కీర్తన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సియు వద్ద 400 ఎకారల భూమి తమదే: క్లారిటీ ఇచ్చిన ప్రభుత్వం

**హైదరాబాద్** నగరంలోని హెచ్‌సియు వద్ద 400 ఎకారల భూమి తమదేనని ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. 400 ఎకారల భూమి వివాదంపై నిరసనలు తలెత్తిన వేళ టిజిఐఐసి కీలక ప్రకటన చేసింది. ప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములు లేవని స్పష్టం చేసింది. ఆ భూమి యజమాని తామేనని న్యాయస్థానంలో ప్రభుత్వం నిరూపించుకుంది. ఓ ప్రైవేటు సంస్థకు 21 ఏళ్ల క్రితం కేటాయించిన భూమిని న్యాయ పోరాటం ద్వారా దక్కించుకున్నట్లు వెల్లడించింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడి రాళ్లను దెబ్బ తీయవని తెలిపింది. అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా హెచ్‌సియుది కాదని పేర్కొంది. కొందరు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పుకొచ్చింది.

## జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభం

**- మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది టీం..**

**- మోస్ట్ పవర్ ప్యాక్డ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్‌లో కనిపించిన జగ్గారెడ్డి.**



**హైదరాబాద్** మాస్ లీడర్, జననేత జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన కుమార్తె జయలక్ష్మి రెడ్డి, భరత్ సాయి రెడ్డి. ఉగాది పర్వదినాన ప్రారంభమైన ఈ సినిమా ఆఫీస్‌లో జరిగిన పూజలో పాల్గొన్నారు జగ్గారెడ్డి. విద్యార్థి నాయకుడిగా ప్రయాణం మొదలు పెట్టి అంచెలంచెలుగా రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు జగ్గారెడ్డి. ఆయన సినిమా రంగంలో అడుగుపెడుతున్న కథలో టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి పేరుతో నిర్మాణం కానున్న ఈ మూవీ ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. త్వరలో ప్రారంభంకానున్న జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ ఉగాది పర్వదినాన ఆరంభించారు. ఈ సందర్భంగా మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది టీం. మోస్ట్ పవర్ ప్యాక్డ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్‌లో కనిపించారు జగ్గారెడ్డి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'దర్శకుడు రామానుజం చూపించిన జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్ పోస్టర్‌కి మొదట ఆకర్షితుడునయ్యాను. ఆతర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది. అందులో నా పాత్ర నాదే. అంతా ఒరిజినల్, మీకు తెలిసిన జెగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడి వరకూ వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యా ప్రయత్నాలు దాటుకొని ఇంత వరకూ చేరిన నా ప్రయాణం ఈ కథలో కనపడుతుంది' అని అన్నారు. దర్శకుడు వడ్డి రామానుజం మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో జగ్గారెడ్డి పాత్రతో పాటు మంచి ప్రేమకథకూడా ఉంటుంది. జగ్గారెడ్డి పాత్ర అద్దంలా ఉంటుంది. కానీ దాన్ని పగుల కొడితే అది ఒక ఆయుధం అవుతుంది. అదేఆయన పాత్ర. త్వరలోనే ఈ సినిమా ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయి'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత జయలక్ష్మి రెడ్డి పాల్గొన్నారు.

# జన్మభూమి అప్ డేటెడ్ వెర్షన్ పి4

**- దర్శి టిడిపి ఇంచార్జ్ డా.గొట్టిపాటి లక్ష్మీ**



దర్శి (ప్రశ్న న్యూస్)తెలుగు సంవత్సరాది ఉగాది నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు %ూ%4 విధానానికి శ్రీకారం చుట్టడం రాష్ట్రంలోని పేద కుటుంబాలకు వరమనే చెప్పాలి. ఇలాంటి విభిన్నమైన పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు అందించడంలో చంద్రబాబు తనకు తానే సాటిగా నిలుస్తారు. 1999లో సమైక్య రాష్ట్ర సీఎంగా ఆయన ప్రకటించిన జన్మభూమి, 2014లో గ్రామాల దత్తత స్వీకారం కార్యక్రమాలు విజయవంతంగా అమలయ్యాయి. జన్మభూమి పథకం ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లింది. తమజీవితాలను బాగుచేసిన గ్రామాలు, ప్రాంతాల రుణం తీర్చుకోవడానికి ప్రవాసాంధ్రులు, పారిశ్రామికవేత్తలు, ఎంతోమంది ధనవంతులు ఉత్సాహంగా జన్మభూమిలో భాగస్వాములయ్యారు. ఆనాటి జన్మభూమి పథకం అప్ డేటెడ్ వెర్షనే %ూ%4. గతంలో జన్మభూమి పథకంతో గ్రామాలు కొత్తరూపు సంతరించుకున్నాయి. ప్రభుత్వ తోడ్పాటు, దాతల సహకారంతో మంచినీటి కేంద్రాలు, పాఠశాలలు, కమ్యూనిటీ భవనాలు, రోడ్లు, డ్రైనేజ్ లు, ఓవర్ హెడ్ ట్యాంకులు, అంగన్ వాడీ కేంద్రాలు, వీధిదీపాల ఏర్పాటు వంటి వాటితో పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెట్టింది. గ్రామాల దత్తత కార్యక్రమం కూడా ప్రజల మనసులు గెలుచుకుంది. తాను ప్రకటించిన పథకంలో తానే భాగస్వామిగా మారి నాటి సీఎం హెూదాలో చంద్రబాబు విశాఖ జిల్లాలోని ఏజెన్సీ గ్రామం పెదలబుడును దత్తత తీసుకున్నారు. ఆయన సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ భువనేశ్వరి తన తల్లి సొంతూరు కొమరవోలును, నారాలోకేశ్ ఎన్టీ ఆర్ స్వగ్రామమైన నిమ్మకూరును దత్తత తీసుకున్నారు. వారిబాటలో ఎంతోమంది ప్రముఖులు, రాజకీయనాయకలు తమకు నచ్చిన గ్రామాల పురోగతికి కృషిచేశారు.

# పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పంపిణీ చేపట్టండి

**క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ తప్పనిసరి: కలెక్టర్ డా. లక్ష్మీశ**



విజయవాడ (ప్రశ్న న్యూస్) జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్డీఏ పీడీ, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం తదితర కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్డీవో కె.మాధురి, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ - పలాస జంట నగరాలలో డ్రోన్ నిఘా నీడా

**- డ్రోన్ నిఘా తో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు చెక్ పెడుతున్న జిల్లా పోలీసు యంత్రంగం.**



శ్రీకాకుళం (ప్రశ్న న్యూస్)నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘా పెట్టి,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేస్తున్న జిల్లా పోలీసులు. శనివారం కాశీబుగ్గ పలాస పరిధిలో పట్టణ ప్రాంతాలు, గ్రామీణ చివర ప్రాంతాలలో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం,పేకాట, ఈవిటిజింగ్, చైన్ స్నాచింగ్, పేకాట , జూదం తడితర నేరాలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

నేరాలు అరికట్టడమే లక్ష్యంగా డ్రోన్ కెమెరా తో క్షేత్రస్థాయిలో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నిఘా ఏర్పాటు జరిగింది. ప్రత్యేకంగా పాడుపడిపోయిన ఇల్లు, నివాస గృహాలు పై డ్రోన్ కెమెరాలతో చిత్రీకరించడం జరిగింది.బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది.

పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి వినియోగించిన పేకాట ఈవ్ టీజింగ్ తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కు పాల్పడినవారు పట్టుబడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలి: జిల్లా కలెక్టర్

పార్వతీపురం( ప్రశ్న న్యూస్)జిల్లాలో నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలను ఎప్పటికప్పుడు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆరోగ్య శాఖ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల పరిధిలో చేపడుతున్న నీటి నాణ్యత పరీక్షలు పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. వేసవి దృష్ట్యా నీటి నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలకు సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ పరిధిలో 14 రకాల టెస్టులను చేపట్టడం జరుగుతుందని, దీనిని ప్రతీ రోజు పర్యవేక్షణ చేయాలని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని ఆయన ఆదేశించారు. అన్ని రకాల టెస్టులను చేపట్టాలని సూచించారు. ఈ పరీక్షల విషయమై క్షేత్రస్థాయిలో అధికారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. బయోలాజికల్ కంటెంట్ , క్లోరిన్ లెవెల్ టెస్ట్ లను ఎలా చేపడుతున్నారని ప్రశ్నించారు. నీటి నాణ్యత పరీక్షలలో ఇప్పటిదాకా పాజిటివ్ నమోదు అంశాలను అడిగి తెలుసుకున్నారు. నీటి నాణ్యత ప్రమాణాలు సరిగా లేకపోతే ఏం చేయాలి అనే దానిపై దృష్టి సారించాలని ఆయన ఆదేశించారు. వేసవిలో కలుషితం అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

### చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

వేసవి వేడిమి దృష్ట్యా చలివేంద్రాలు విస్తృతంగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ చెప్పారు. గ్రామ పంచాయతీ, మండల స్థాయిలో అవసరమగు అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాలు, సంస్థలు, సంఘాల సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

### వేసవి వేడిమి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వేసవి వేడిమి పెరిగిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అత్యవసర పనులు ఉంటే బయటకు రావాలని ఆయన అన్నారు. టోపీ, గొడుగు వంటి వస్తువులు నీడ కోసం వాడాలని ఆయన అన్నారు. తెల్లని వదులు దుస్తులు వేసుకోవడం మంచిదని ఆయన చెప్పారు. ఉపాధి హామీ ప్రదేశాల్లో సైతం నీడ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వేతనదారులకు నీరు అందుబాటులో ఉంచాలని ఆయన చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పనులు చేపట్టకుండా సమయాల్లో మార్పులు చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ నీరు ఎక్కువగా తాగాలని, శరీరం డీ హైడ్రేషన్ కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. వడ దెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని ఆయన చెప్పారు. ఎక్కువ సేపు ఎండలో ఉండి అతి చల్లని పదార్థాలు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఎండలో ఎక్కువ సేపు తిరిగి చల్లని నీటిని తలపై వేసుకోవడం వలన కూడా వడ దెబ్బ తగిలే అవకాశాలు ఉంటాయని ఆయన అన్నారు. రోజు రోజుకు



పెరుగుతున్న వేడిమి దృష్ట్యా ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరం మేరకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవడం, కొబ్బరి బొండాలు పానీయాలు తీసుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయన కోరారు.

# ఏప్రిల్ 2న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు శంకుస్థాపన పాల్గొననున్న నారా లోకేష్, అనంత్ అంబానీ

- **ఉపయోగంలేని భూముల వినియోగంతో రైతులకు ఆర్థిక లాభం**
- **రాష్ట్రవ్యాప్తంగా 500 ప్లాంట్ల నిర్మాణానికి ప్రణాళిక**
- **ప్లాంట్ల నిర్మాణంతో. వేలాది మందికి ఉపాధి**
- **ఉద్యోగాల కల్పనతో వలసలు తగ్గుముఖం**
- **ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**



అమరావతి ( ప్రశ్న న్యూస్) రిలయన్స్ ఆధ్వర్యంలో కనిగిరి ప్రాంతంలో ఏర్పాటు చేయబోయే మొదటి కంప్రెస్డ్ బయో గ్యాస్ సీబీజీ ప్లాంట్ కు సంబంధించి ఏప్రిల్ 2వ తేదీ జరిగే శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్, రిలయన్స్ అనంత్ అంబానీలు సంయుక్తంగా పాల్గొంటారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సీబీజీ ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్లను సోమవారం ప్రత్యేకంగా పర్యవేక్షించిన ఆయన., అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనతో పాటు రైతుల ఆర్థిక స్థితి మెరుగు పరచడానికి అనేక చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగానే నిరుపయోగంగా ఉన్న భూములను సీబీజీ ప్లాంట్ల నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తున్నామని తెలిపారు. కౌలుకు ఇచ్చినా రూ. 4, 5 వేలు మాత్రమే వచ్చే భూములతో పాటు. వేసిన పంట చేతికి కూడా రాని భూములను ఇందుకోసం గుర్తించినట్లు మంత్రి వివరించారు. ఇటువంటి భూములను కౌలుకు ఇస్తే రైతుకు రూ.31 వేలు, ప్రభుత్వ భూములకు రూ.15 వేలు వరకు ఆదాయం వస్తుందని తెలిపారు. కౌలుకు ఇవ్వక పోయినా ప్లాంట్ కు అవసరం అయిన గడ్డిని పండించి ఇచ్చినా అన్నదాతకు ఆర్థిక లాభం కలుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా ప్లాంట్ చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు ఉపాధి కలుగుతుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు.

### 500 ప్లాంట్లతో వేలాది మందికి ఉపాధి వలసలు తగ్గుముఖం

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నిరుపయోగమైన భూముల్లో సుమారు 500 సీబీజీ ప్లాంట్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100 టన్నుల కెపాసిటీతో ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు. ప్లాంట్ల నిర్మాణానికి సుమారు 5,000 ఎకరాలను కేటాయించామన్నారు. కనిగిరితో పాటు గిద్దలూరు, మార్కాపురం, దర్శితో పాటు కొండెపిలోనూ ప్లాంట్ల నిర్మాణాలను చేపడతామన్నారు. 20 టన్నుల కెపాసిటీ కలిగిన ఒక్కో సాధారణ ప్లాంట్ నిర్మాణంతో సుమారు 250 నుంచి 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి లభిస్తుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. దీనితో పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో వలసలు వెళ్లే అవసరం ఆ ప్రాంత ప్రజలకు ఇకపై తగ్గుతుందని చెప్పారు. మొత్తం ప్లాంట్ల నిర్మాణాలన్నీ పూర్తయితే వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించడంతో పాటు, రైతులకూ ఆర్థిక లాభం కలుగుతుందన్నారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో సీబీజీ ప్లాంట్ల నిర్మాణాలను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.


ఏప్రిల్ 2న జరగబోయే ప్లాంట్ శంకుస్థాపన ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటితో పాటు ఎమ్మెల్యేలు ఉగ్రనరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

# అంతరాయాల సమస్యలను పరిష్కరిస్తాం కేంద్రమంత్రి పెమ్మసాని



గుంటూరు (ప్రశ్న న్యూస్)బిఎస్ఎన్ఎల్ సేవలలో సంబంధించి తరచూ తలెత్తుతున్న అంతరాయాలను, ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి టెలికం ఇన్ఫ్రా స్ట్రక్చర్ ప్రొవైడర్లకు సమస్య లేకుండా పరిష్కరిస్తాను.అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మ సాని చంద్రశేఖర్ భరోసా ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్ నుంచి అందిస్తున్న ఇంటర్నెట్ బ్యాండ్ విత్ సమస్యలు, ప్రసారాల అంతరాయాలు, బిల్ పేమెంట్లు తదితర అంశాలపై నిత్యం తలెత్తుతున్న సమస్యలను బిఎస్ఎన్ఎల్ టెలికాం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్లు కేంద్ర మంత్రి కి ఆయన కార్యాలయంలో ఆదివారం కలిసి వివరించారు. స్పీడ్ ఇష్యూస్ తో పాటు చెన్నై విజయవాడ లైన్ లో మల్టీపుల్ లైన్ల మధ్యన తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించడంలో బిఎస్ఎన్ఎల్ అధికారులు విఫలమవుతున్నారని అలాగే బ్యాక్ ఎండ్ లోని బ్యాండ్ విత్ ప్రస్తుత అవసరాలకు తగ్గట్లుగా సౌకర్యాలు మెరుగుపరచడంలో విఫలమవుతున్నారని ఆపరేటర్లు వివరించారు. గుంటూరు జిల్లాలో ప్రస్తుతం లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి, పనిచేస్తున్న ఆపరేటర్లను కాదని, కొత్తగా ఆపరేటర్లను ఏర్పాటు చేసిన గుంటూరు జిల్లా ఉన్నతాధికారిపై ఈ సందర్భంగా ఆపరేటర్లు ఫిర్యాదు చేశారు. సమస్యలను పూర్తిగా తెలుసుకున్న పెమ్మసాని స్పందిస్తూ తక్షణమే బిఎస్ఎన్ఎల్ సిజిఎం శేషాచలం తో ఫోన్లో మాట్లాడారు. టిప్ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ అడిగారు. సజావుగా పనిచేసే ఆపరేటర్లను ఇబ్బంది పెడితే ఊరుకోబోమని, న్యాయబద్ధంగా వాళ్ళకి అందించాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని, బిల్లులు చెల్లింపుల విషయంలో పారదర్శకంగా ఉండాలని ఈ సందర్భంగా పెమ్మసాని అధికారులకు సూచించారు. అలాగే క్షేత్రస్థాయిలో మోనిటరింగ్ సిస్టమ్ ను క్షుణ్ణంగా పరిశీలించి, ఎక్కడ తప్పు జరుగుతుందో వెంటనే తనకు సమాచారం ఇవ్వాలని, ఆపరేటర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం టిప్ ఆపరేటర్లతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నాయకత్వంలో ఎవరికి అన్యాయం జరగబోదని, న్యాయబద్ధంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా ఆపరేటర్లకు అందాల్సిన సౌకర్యాలను అందించేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో టిప్ స్టేట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రటరీ సి.హెచ్ ప్రవీణ్, ట్రెజరర్ వై.వి రావు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ లో ఘనంగా ఈదుల్ ఫితర్ వేడుకలు



మర్రిగూడ (ప్రశ్న న్యూస్) మర్రిగూడ మండల కేంద్రం లో రంజాన్ పండుగ పురస్కరించుకొని స్థానిక ఈద్గా లో నమాజ్ అనంతరం ఈదుల్ ఫితర్ ప్రాముఖ్యత గురించి వివరించడం ఈ



ప్రార్థన లో చుట్టూ పక్క ల గ్రామ ల ముస్లిం సోదరులు హాజరై ప్రార్థన లు చేయడం జరిగింది. అనంతరం ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు..స్థానిక రాజకీయ నాయకులు ఈద్గా వద్ద కి హాజరై రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఇట్టి కార్యక్రమం లో ముస్లిం మైనారిటీ నాయకులు యాసీన్ అలీ, జబ్బార్, మహమూద్ అలీ, మోసిన్, రహత్ అలీ, ఇర్ఫాన్, జీషన్, సలీం, యునుస్, ఇష్రాఫ్, పర్వేజ్, ఆశ్రఫ్, రాజ్జాక్, అశ్వక్, రషీద్, రహీం, యూసుఫ్ వాహేద్, తదితరులు పాల్గొన్నారు.

# నాపై తప్పుడు కేసు పెట్టారు



మంథని (ప్రశ్న న్యూస్) మంథని ముత్తారం మండలానికి చెందిన తీర్థాల కొమురెల్లి తనపై తప్పుడు కేసు పెట్టారని సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..... ముత్తారం మండలం తహసిల్దార్ కార్యాలయానికి మార్చి 21 న తన పంట పొలంలో మట్టి తీసుకోవడానికి అనుమతి కొరకు ఎమ్మార్వోకు దరఖాస్తు ఇవ్వడానికి వెళ్లడం జరిగిందని, తహసీల్దార్ కార్యాలయం ముందు అధికార పార్టీ నాయకుడు నానా భూతులు తిడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తూ, తప్పుడు సాక్షాలు సృష్టించి అదే రోజు నాపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాడని, సాక్షులు కూడా తమకు ఏం తెలవదని అక్కడికి వెళ్లితే తమ పేర్లు పోలీసులు సాక్షులుగా పెట్టారని చెప్పిన వీడియో కూడా ఉందని అన్నారు. కొంతమంది అధికార పార్టీ ప్రతినిధులు నన్ను బెదిరిస్తున్నారని, నాకేమైనా జరుగుతే వీరిదే పూర్తి బాధ్యత అని బాధితుడు తీర్థాల కొమురెల్లి పత్రికా ప్రకటనలో తెలిపారు.

# క్రమశిక్షణ పవిత్ర రంజాన్ విశిష్టత

**- విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (ప్రశ్న న్యూస్) దైవిక భావనలతో, ధార్మిక చిం తనలతో గడుపుతూ 30 రోజుల పాటు రోజా ఉప వాస దీక్షలు, నిత్యం నమాజుల తర్వాత సోమవారం 'ఈద్- ఉల్-ఫితర్' (రంజాన్) పండుగ ను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులకు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని ఈద్గా, పెద్ద మసీదు వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, ఈమాన్, నమాజ్, రోజా, జకాత్, హజ్ అనేవి ఇస్లాం మతానికి మూలస్తంభాలన్నారు. ఈ ఐదు సూత్రాలను రంజాన్ మాసంలో పాటించడం గొప్ప అవకాశంగా ముస్లింలు భావిస్తారన్నారు. ప్రతి మతానికి ఓ మూలగ్రంథం ఉంటుంది. ఈ గ్రంథంలో మతానికి సంబంధించిన ఆచార వ్యవహారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోని ముస్లింలందరికి పవిత్ర ఖురాన్ మార్గదర్శకమైనదన్నారు. అలాంటి ఖురాన్ ఆవిష్కృతమైన సందర్భమే పవిత్ర రంజాన్ అని తెలిపారు.

# రంజాన్ పండుగ వేడుకల్లో పాల్గొన్న డా. కడియాల లలిత్ సాగర్

**ముస్లిం మైనార్టీలకు తెలుగుదేశం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది డాక్టర్ కడియాల లలిత్**



దర్శి (ప్రశ్న న్యూస్)రంజాన్ సందర్భంగా కురిచేడు రోడ్డులోని ఈద్గా మైదానం వద్ద జరిగిన నవాజ్ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొని మాట్లాడారు. మైనార్టీల అభివృద్దే ద్వేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం కృషి చేస్తున్నారని మైనార్టీల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అడిగిన కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు డాక్టర్ కడియాల లలిత్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వపరంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఈద్గా అభివృద్ధికి అవసరమైన ప్లాట్ ఫామ్ నిర్మాణానికి వ్యక్తిగతంగా 2 లక్షల విరాళంగా ప్రకటించారు గతంలో కూడా మసీదు అభివృద్ధికి ముస్లిం సోదరులు కోరిక మేరకు 7,86,000 ఇచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా షాదీ ఖానా ఏర్పాటు మసీదును పూర్తి చేయడం ఈద్గా అభివృద్ధి తదితర అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వపరంగా నగర పాలక పంచాయతి నుండి నిధులు మంజూరు చేపిస్తానని డాక్టర్ లలిత్ ప్రకటించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యంగా దర్శి ప్రాంతంలో మైనార్టీలకు తగిన గుర్తింపుని ఇచ్చి ఆదరిస్తామని నామినేట్ పోస్టులు భర్తీలో కూడా వారికి ప్రాధాన్యతనిస్తామని ఈ సందర్భంగా డాక్టర్ కడియాల లలిత్ సాగర్ హామీ ఇచ్చారు. ప్రకటించిన రెండు లక్షల రూపాయల విరాళాన్ని అక్కడికక్కడే ముస్లిం పెద్దలకు అందజేసారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానం నమాజ్ కార్యక్రమం లో పాల్గొన్న శుభ సందర్భంగా ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు, ముస్లిం సోదరులు అందరు డాక్టర్ కడియాల లలిత సాగర్ ని సత్కరించారు. డా .లలిత్ రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గా మైదానం లో ముస్లిం పెద్దలను సత్కారించి నూతన వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గం లోని ముస్లిం సోదరులు, షేక్ మౌలాలి, కౌన్సిలర్ వలిబాబు, సుభాని, అల్లాబక్షు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, చిన్న, వాసు, కర్నా శ్రీను,సానే సుబ్బయ్య, సంగా తిరుపతిరావు, కౌన్సిలర్ లు నక్క రంగా, దత్తాత్రేయ, దినకర్, జనసేన నాయకులు పుష్పాల పాపారావు, చిరంజీవి, చాతరాసి కొండయ్య, బ్రహ్మయ్య తదితర నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఆది శ్రీనివాస్ పరామర్శ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ మున్సిపల్ పరిధిలోని 22 వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ కాలుకి గాయమైన నేపథ్యంలో సోమవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అజయ్ నివాసానికి వెళ్లి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్,21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కోయల్కార్ మస్తాన్, నాయకులు పుల్కం రాజు, తూమ్ మధు, తోట రాజు, కొలకాని రాజు, కొక్కుల రాజు, కూరగాయల శ్రీశైలం, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రార్థన మందిరాలు స్థలాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు : ఎస్పీ దామోదర్



ప్రకాశం (ప్రశ్న న్యూస్)జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీసు అధికారులు మరియు సిబ్బంది ప్రార్థనా మందిరాలు, స్థలాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.

సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ప్రకాశం జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలియ చేశారు . ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పర్వదినం పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలలో భాగంగా మసీదులు, ప్రార్థనా మందిరాలు స్థలాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు చేపట్టారు. ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకాలు, అవాంతరాలు జరుగకుండా బందోబస్తు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టారు. డ్రోన్ కెమెరాలతో కూడా నిఘా ఏర్పాటు చేశారు.

# మూడు రోడ్లకు రూ.30 కోట్లు మంజూరు

**- మంత్రి గుమ్మడి సంధ్యారాణి**



సాలూరు (ప్రశ్న న్యూస్) గిరిజన గ్రామాలన్నింటికీ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని స్త్రీ శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. సాలూరు మండలం తోణం పంచాయతీ సిమిడివలస నుంచి కొత్తూరు వరకు వేసిన రోడ్డును సంధ్యారాణి ప్రారంభించారు. రూ.1.25 కోట్లతో రోడ్డు వేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ తన హయాంలో రహదారి సౌకర్యం లేని అన్ని గ్రామాలకు రోడ్లు వేస్తామని తెలిపారు. సాలూరు మండలంలో మూడు రోడ్లకు మరో రూ.30 కోట్లు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఈ నిధులతో కురుకుట్టి నుంచి సంపంగిపాడు వరకు రూ.17.20 కోట్లతో 14 కిలోమీటర్ల రోడ్డు, కొదమ నుంచి చింతమల వరకు రూ.7.90 కోట్లతో ఆరు కిలోమీటర్ల రోడ్డు, మరో రహదారిని ఏర్పాటు చేస్తున్నారు. డోలి సమస్యలు తలెత్తకుండా గిరిజన గ్రామాలన్నింటికీ రహదారులు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి అంగీకరించారని ఆమె తెలిపారు. కొదమ రహదారి అత్యంత కష్టతరమైనదని, ప్రజలతో మమేకమయ్యేందుకు, వారి సమస్యలను తెలుసుకోవడానికి తాను ఆటోలో ప్రయాణించానని ఆమె చెప్పారు. సిమిడివలస ప్రజలు పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలు కావాలని కోరగా ఆమె స్పందిస్తూ.. విద్యార్థుల సంఖ్య, నిబంధనలు అనుకూలిస్తే గ్రామంలో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

**పిల్లల్లో నైతికత పెంపొందించండి**

పిల్లల్లో ముఖ్యంగా మగపిల్లల్లో కనీస నైతికత పెంపొందించాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రోజు రోజుకు ఆడపిల్లలు, మహిళలపై అనేక సంఘటనలు జరుగుతున్నాయని, అందుకు సమాజమే కారణమని ఆమె వాపోయారు. కుటుంబంలోనే నీతి బోధించాలని ఆమె అన్నారు. కుటుంబ సమాజంలో ప్రతి అబ్బాయికి తల్లి, సోదరి మరియు చాలా మంది బంధువులు ఉంటారని, ఆడపిల్లలు, మహిళలపై క్రూరత్వం జరగకూడదని ఆమె అన్నారు. తల్లిదండ్రులు వారికి బోధించాలని, ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు వారు పాటించాల్సిన కనీస నైతికత, జాగ్రత్తలు సూచించాలని ఆమె ఉద్బోధించారు.

# విశ్వకర్మ సంక్షేమానికి అండగా నిలుస్తాం

**- విశ్వకర్మ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ లయన్ మండా సురేష్**




కాప్రా (ప్రశ్నన్యూస్ )విశ్వకర్మల సంక్షేమానికి నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు తాను అండగా నిలుస్తానని కాప్రా విశ్వకర్మ ట్రస్ట్ సభ్యులు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ బండా సురేష్ కుమార్ పేర్కొన్నారు. విశ్వకర్మ ట్రస్ట్ భవన నిర్మాణానికి నిరుపేద విశ్వకర్మల సంక్షేమం కోసం కృషి చేయడంతో పాటు లైన్స్ క్లబ్ వాయిస్ డిస్టిక్ గవర్నర్గా ఎన్నికైన సందర్భంగా కాప్రా విశ్వకర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కలకొండ బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మండా సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఉన్న ప్రతి ఎక్కడ దొరకదు అన్నారు. స్తోమత కలిగిన ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయాలని కోరారు. లైన్స్ క్లబ్ ద్వారా జిల్లాలో క్యాన్సర్ ఆసుపత్రిని స్థాపించడానికి ప్రణాళిక రూపొందించామని ఆయన స్పష్టం చేశారు. చైర్మన్ కలకొండ బిక్షపతి మాట్లాడుతూ విశ్వకర్మ ట్రస్టులోనే కాకుండా విశ్వకర్మ ఇతరులైన నిరుపేదలను ఆదుకోవడానికి రామకృష్ణ మన్నారు.. విశ్వకర్మ ట్రస్ట్ భవనం పూర్తి కావడానికి ట్రస్టు సభ్యులు మరింత కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. భవనం ద్వారా వచ్చే ఆదాయాన్ని విశ్వకర్మ నిరుపేద విద్యార్థులు నిరుపేద యువతులకు వివాహానికి ఖర్చు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో భాగ్యనగర్ గ్రీన్ సిటీ మాజీ అధ్యక్షులు లయన్ వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన కార్యదర్శి మహంకాళి, నరసింహ చారి, స్థలదాత మారోజు నరసింహ చారి, కోశాధికారి ఆందోజు రామాచారి, సభ్యులు కలకొండ మధుసూదనాచారి, విష్ణు సాయి ప్రసాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ అధ్యక్షులు రమాదేవి, లయన్ బండ వసంత తదితరులు పాల్గొన్నారు.

# మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మినుములు కొనుగోలు: జాయింట్ కలెక్టర్



పార్వతీపురం (ప్రశ్న న్యూస్)నాఫెడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మినుములు కొనుగోలు చేయడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ శోబిక తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా వ్యాప్తంగ రబీ సీజన్ లో సాగు చేసిన ఆపరాల కొనుగోలుకు సంబందించి పేరు నమోదు ప్రక్రియ ప్రారంభించామని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నాఫెడ్, మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మినుములు కొనుగోలు చేస్తామని ఆమె చెప్పారు. క్వింటా మినుములకు రూ.7,400 మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ-క్రాప్, ఈ-కెవైసీ చేయించుకున్న రైతులు తమ పరిధిలోని రైతు సేవాకేంద్రాలలో సియం యాప్ సీఎం యాప్ లో పేర్లను నమోదు చేయించుకోవాలని ఆమె కోరారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పంటను విక్రయించాలని జేసీ శోబిక సూచించారు

# మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన రంజాన్ పండగ

**విజయనగరం జిల్లా ఎస్పీ**

**జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాలతో భద్రతను**

**డ్రోన్స్ తో పర్యవేక్షించిన పోలీసు అధికారులు**



విజయనగరం ( ప్రశ్న న్యూస్)జిల్లాలో రంజాన్ పండగ హిందూ - ముస్లిం సోదరుల మధ్య సోదర భావం పెల్లుబికి, పండగలో ఎటువంటి మత విద్వేషాలు, సంఘర్షలు, అల్లర్లు జరగకుండా రంజాన్ పండగ ప్రశాంతయుతంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ - జిల్లాలో రంజాన్ పర్వదినాన జిల్లాలో ఎటువంటి మత ఘర్షణలు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ చేపట్టిన ముందస్తు భద్రత చర్యలు సత్ఫలితాలిచ్చాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. రంజాన్ పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు, భద్రత ఏర్పాట్లును సంబంధిత పోలీసు అధికారులు డ్రోన్స్ తో పర్యవేక్షించారన్నారు. మసీదుల వద్ద ప్రార్ధనలకు విచ్చేసిన ముస్లిం సోదరులకు హిందూ సోదరులు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. కొన్ని మసీదుల వద్ద హిందువులు, ముస్లింలు సోదర భావంతో ఒకరినొకరు అలింగనం చేసుకొని, శుభాకాంక్షలు తెలుపుకొన్నారన్నారు. పట్టణంలో ముఖ్యమైన మసీదుల వద్ద డ్రోన్స్ తో నిఘా ఏర్పాటు చేసి, ప్రార్ధనలకు వచ్చే ముస్లిం సోదరుల వాహనాల వలన ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ తెలిపారు.భారత దేశం విభిన్న సంస్కృతుల సమ్మేళనమని, రంజాన్ పండగ రోజున హిందూ - ముస్లిం సోదరులు ఒకరి సంస్కృతిని ఒకరు గౌరవించుకొంటూ, శుభాకాంక్షలు తెలుపుకొంటూ మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారన్నారు. రంజాన్ ముస్లింల పవిత్రమైన మాసమని, ప్రతీ రోజూ ఉపవాస దీక్ష చేస్తూ, ప్రార్ధనలు చేస్తూ, ముస్లిం సోదరులు తమ దాతృత్వాన్ని చాటుకుంటారన్నారు. ఈ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులు తమకు ఆప్తులైన హిందువులను ఆహ్వానించి, వారితో కలిసి భోజనం చేయడం పరస్పర ఐక్యతకు, సమాజంలో శాంతి, సహనం, ప్రేమకు నిదర్శనంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు.జిల్లా వ్యాప్తంగా వివిధ మసీదుల వద్ద సంబంధిత పోలీసు అధికారులు, సిఐలు భద్రత విధులు నిర్వహించగా, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్. రాఘవులు బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం

**- జిల్లా లో 2,65,067 మంది ఫించన్ దారులకు రూ. 112.79 కోట్లు పంపిణీ**



చిత్తూరు( ప్రశ్న న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే ఉ. 7 గంటల నుంచి పంపిణీ చేసేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఏప్రిల్ 1వ తేదీ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ కి సంబంధించి ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఇతర సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ లో భాగంగా ఏప్రిల్ ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ మొత్తాన్ని ఉ 7గంటల నుండి పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా లో 2,65,067 మంది ఫించన్ దారులకు రూ. 112.79 కోట్లు ఏప్రిల్ మాసంలో ఫించన్లు పంపిణీ చేయాలని ఒకటో తారీకు ని 100% పంపిణీ చేసేలా అందుకు అనుగుణంగా అధికారులు అందరూ చర్యలుతీసుకోవాలన్నారు.అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది తప్పకుండా మంగళ వారం ఉ.7 గంటలకు పెన్షన్ల పంపిప్రారంభించాలన్నారు. ఫించన్ పంపిణీ దారులకు మొదటి 4 గంటలలోపు పంపిణీ పూర్తిచేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్కడా ఏ ఒక్కపొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ పారదర్శకంగా పకడ్బందీగా జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.గత నెలలలోవివిధ కారణాలతో ఫించన్ తీసుకొని వారికి ఈ నెలలో మొత్తం ఫించన్ పంపిణీ చేయబడునన్నారు. పింఛన్ పంపిణీ సమయం లో ముందు గా పెన్షన్ లబ్ధి దారునికి నమస్కారం చేసి గౌరవంగా పింఛన్ పంపిణీ చేయాలనన్నారు. పెన్షన్ పంపిణీకి కేటాయించిన సిబ్బంది నిర్ణీత సమయానికి ముందు గానే పెన్షన్ పంపిణీ ప్రదేశానికి చేరుకొని నిర్దేశించిన సమయానికల్లా పెన్షన్ పంపిణీ ని ప్రారంభించాలన్నారు .

# కడియాలవారి తేనెటీ విందును స్వీకరించిన నందమూరి

**డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తో మాటమంతి**



నరసరావుపేట (ప్రశ్న న్యూస్)స్వర్గీయ నందమూరి హరికృష్ణ తనయుడు, సినీ నటుడు కళ్యాణ్ రామ్ నరసరావుపేటలోని టీడీపీ యువనేత డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గృహాన్ని సందర్శించారు. వీరి కుటుంబాల మధ్య ఉన్న అనుబంధంతో కళ్యాణ్ రామ్ వారు ఇచ్చిన తేనేటి విందును స్వీకరించారు. రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరావు , కడియాల రమేష్ , టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మర్యాద పూర్వకంగా మాట్లాడుకున్నారు. నరసరావుపేటకు చెందిన పలువురు వైద్యులు, నందమూరి కడియాల అభిమానులు కళ్యాణ్ రామ్ తో ఫోటోలు దిగారు. అనంతరం కరతాళ ధ్వనులతో సందడి చేస్తున్న వేలాది మంది అభిమానులకు ఆయన అభివాదం చేశారు.

## శ్రీకాళహస్తిపట్టణంలో
# ఘనంగా రంజాన్ వేడుకలు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో రంజాన్ పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రంజాన్ మాసంలోనే రంజాన్ కు మరో పేరు ఈద్ ఉల్ ఫిత్ర ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తూ ఉన్నాయి. పండుగ అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది.పండుగ మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు.చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ రంజాన్ దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు.దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో అ విర్భవించడమే క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం.ఈ పండుగ దేవునికి కృతజ్ఞతలు తెలుపుకోవడానికి మరియు ఆనందాన్ని పంచుకోవడానికి సమయం.ఈ పండుగ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులతో కలిసి జరుపుకుంటారు. రంజాన్ నెలలో ఖురాన్ అవతరించినందున ఈ మాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. రంజాన్ నెలలో చేసే ప్రార్థనలు మరియు దానధర్మాలకు ఎంతో పుణ్యం లభిస్తుందని నమ్ముతారు.రంజాన్ పండుగ సందర్భంగా శ్రీకాళహస్తిలో పట్టణంలో ఈదులగుంట వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగను సుమారు మూడు వేల పైగా ముస్లిం సోదరులందరూ పిల్లల నుండి వృద్ధుల వరకు సంతోషంగా జరుపుకున్నారు. నెల రోజులు ఉపవాస దీక్షలు ప్రారంభించి భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థించామన్నారు స్థానిక ప్రజలు, దయా కరుణా మానవత్వం విలువలతో కూడుకున్నదే రంజాన్ పండుగ యొక్క విశిష్టత అని ముస్లిం మత పెద్దలు తెలిపారు.ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలో రూ.80 లక్షలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్(కూరగాయల మార్కెట్ స్టాల్స్) పనులకు,రూ.56.50 లక్షలతో పట్టణంలోని 11వ,12వ వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు,సీసీ డ్రైనేజీల నిర్మాణానికి సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి శంకుస్థాపన చేశారు.

# రెడ్డి చెరువు శిఖం భూమి కబ్జా.

### పట్టించుకోని మంథని రెవెన్యూ , ఇరిగేషన్ అధికారులు
### కాకర్లపల్లి గ్రామ దళితులకు దక్కని భూమి.



మంథని మండలం రెడ్డి చెరువు శిఖం భూమి పూర్తిగా కబ్జాకు గురి కావడం జరిగింది. కాకర్లపల్లి గ్రామ దళితులు ఇట్టి భూమిని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ.రెడ్డి చెరువు శిఖం భూమి కి ఆనుకొని ఉన్న కొంతమంది రైతులు శిఖం భూమి మీద కన్ను వేసి అర్ధరాత్రి దొంగ చాటున ట్రాక్టర్లతో సాగు చేసి దాదాపు చెరువు శిఖం భూమిని మొత్తం కబ్జా చేశారని అన్నారు. గతంలో ప్రభుత్వం కాకర్లపల్లి గ్రామ



దళితులకు కొంత ప్రభుత్వ భూమిని దళితులకు ఇచ్చినట్టు రెవెన్యూ రికార్డులో ఉన్నదని పట్టాలు ఇవ్వాలని అనేకమార్లు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన పట్టాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పక్కన ఉన్న రైతులు యదేచ్ఛగా భూమిని ఆక్రమిస్తే అట్టి అక్రమార్కులపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు గురైన రెడ్డి చెరువు శిఖం భూమిని పరిశీలించి కబ్జా గురైన భూమినీ స్వాధీనం చేసుకొని హద్దులు వెయ్యాలని ఆక్రమించిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రెవెన్యూ రికార్డులో ఉన్న విధంగా కాకర్లపల్లి గ్రామ దళితులకు భూములు ఇచ్చి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రెడ్డి చెరువు సంరక్షణ కోసం గ్రామస్తులను అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంథని రామ్ చందర్ ,బోసెల్లి శంకర్, బూడిద బానయ్య, బోసెల్లి సది ,మంథని సమ్మయ్య, మంథని సాగర్, బూడిద రవీందర్ , రాంగళ్ళ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## తెలుగు పండుగ ఉగాదినాడే మంథనిలో
# రాజకీయ పండుగ ప్రారంభమైంది .

### ముదిరాజు ముద్దుబిడ్డను మంథని బోయినపేటలో మరచిపోకండి.
### పోతన వేణి క్రాంతి కుమార్





మంథని ( ప్రశ్న న్యూస్) పెద్దపల్లి జిల్లా మంథని మునిసిపాలిటీ పరిధిలోని బోయిన్ పేటలో ఉగాది పండుగ సందర్భంగా స్థానిక నాయకుడు మత్స్య శాఖ అధ్యక్షుడు పోతరవేన క్రాంతి కుమార్ బోయిన్ పేటలో నివాసం ఉండే మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ చేశాడు. గతంలో క్రాంతికుమార్ కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోయాడు. అనంతరం బిజెపి పార్టీలో చేరాడు. ప్రస్తుతం బిజెపి పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న క్రాంతికుమార్ ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాగైనా గెలుపొందాలని స్థానిక ప్రజలను తన వైపు తిప్పుకోవడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ప్రజాసమస్యలపై పోరాటం చేస్తూ, తెలుగు ప్రజల మొదటి పండుగ అయిన ఉగాదినాడే ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేసి వాళ్ళ ఆత్మ గౌరవాన్ని నిలబెట్టినాడు. తన రాజకీయ చెతురతను ప్రదర్శించి , తన రాజకీయ ప్రత్యర్థులకు సవాల్ విసిరాడు. బోయిన్ పేట మహిళలకు తన సొంత డబ్బులతో కొనుగోలు చేసిన సుమారు 800 చీరలు మహిళలకు పంపిణీ చేశారు క్రాంతి కుమార్ ం లత దంపతులు. ఈసారి ఎలాగైనా కౌన్సిలర్ గా గెలవాలని అదే తన లక్ష్యమని అంటున్నాడు క్రాంతి కుమార్.రాజకీయాలకు, రాజకీయ చతురతకు మంథనికి ఒక ప్రత్యేకత ఉంటుంది అనడంలో సందేహం లేదు. మంథనిలో గల్లి గల్లీ కో రాజకీయం , ఆరుబయట గద్దెల మీద కూర్చుని రాజకీయాలు చేస్తారని, ఆనాటి పీవీ నుండి శ్రీపాదరావు నేటి శ్రీధర్ బాబు దాకా రాజకీయాలంటేనే మంథని అంటూ ఉంటారు ప్రముఖులు. చూడాలి మరి ఈసారి మంథని మునిసిపాలిటీ పరిధిలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో మత్స్య కార్మికుల ప్రాంతమైన బోయిన్ పేటలో ప్రజల తీర్పు, ప్రజల నాడి ఏ విధంగా ఉంటుందో. ఆలోచన చేయాలి

# జర్నలిజం అంటే సేవకు ప్రతిరూపం

### యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులు.
### జిల్లా కలెక్టర్ నుంచి ఉగాది పురస్కారం
### ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు, ఏపీ రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఏచూరి శివ సూచనలే మార్గదర్శకం



చిలకలూరిపేట( ప్రశ్న న్యూస్) జర్నలిజంలో ఉత్తమ సేవలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిలకలూరిపేటకు చెందిన జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ మెంబర్ చిలకలూరిపేట అనుబంధ సంస్థ ప్రెస్ క్లబ్ చేసిన సేవకు గాను అధ్యక్షులు అడపా అశోక్ కుమార్ క్లబ్ సభ్యులకు ఉగాది పురస్కారం లభించింది.

ఆదివారం జిల్లా కలెక్టర్ నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ మరియు ఎంపీ కృష్ణదేవరాయులు ఎమ్మెల్యే అరవింద బాబు చేతుల మీదుగా అశోక్ కుమార్ ఉగాది పురస్కారం, సన్మానాన్ని పొందారు. పల్నాడు జిల్లా మొత్తం మీద చిలకలూరిపేట కే ఈ అదృష్టం దక్కింది.

ప్రజల సమస్యలను వినిపించడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం, అవసరమైతే సహాయం చేయడం ఇవన్నీ ఒక జర్నలిస్టు బాధ్యతల్లో భాగమని ఎప్పటికప్పుడు పేర్కొంటూ, ఆ దిశగా జర్నలిస్టులు ముందుకు రావాలని పిలుపునిస్తుంటారు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి. సుబ్బారావు, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ కేవలం వార్తలను అందించడమే కాకుండా, ప్రజలకు అండగా నిలిచి, వారి కష్టాలను పరిష్కారం చూపాలనే నిబద్ధతతో ఆయన మాటల్లో వ్యక్తమౌతూ ఉంటుంది.

### యువ జర్నలిస్టులకు మార్గదర్శకులుగా.

ఈ మాటలను త్రికరణ శుద్ధిగా నమ్మి, ఆచరణలో పెట్టిన చిలకలూరిపేట కు చెందిన ప్రెస్ క్లబ్ సభ్యులు మరియు అధ్యక్షులు యువ జర్నలిస్టు అడపా అశోక్ కుమార్ పలు నిరంతర సేవా కార్యక్రమాలతో ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజలకు సహాయంగా నిలవడమే కాకుండా, సహజర్నలిస్టులకు మార్గదర్శకులుగా చిలకలూరిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా, పల్నాడు జిల్లా ఏపీడబ్ల్యూజే కార్గవర్గ సభ్యుడుగా ఉంటూ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యుల సహకారతో వారు అందిస్తూన్న స్ఫూర్తి తో ముందుకు సాగుతున్నాడు.అదే పట్టుదల, అదే నిబద్ధత ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఏపీడబ్ల్యుజే అనుబంధ సంస్థ నేడు జిల్లా స్థాయిలో గౌరవాన్ని పొందేలా చేసింది. ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి పల్నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సేవా పురస్కారం అందుకున్నారు. ఈ గౌరవాన్ని పొందడం ద్వారా నేడు ఆయన ఎంతోమంది యువ జర్నలిస్టులకు మార్గదర్శకుడిగా నిలుస్తున్నాడు.

### కరోనా నుంచి విజయవాడలో వరదల వరకు

కరోనా విపత్కర పరిస్థితులో ప్రజలు బయటకు రావడానికే బయపడుతున్న వేళ అడపా అశోక్ తన ప్రెస్ క్లబ్ మిత్రుల సహకారంతో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలకు మాస్కులు పంపిణీ మొదలు, పేదల ఇళ్ల వద్దకే వెళ్లి నిత్యాసరాలు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఇచ్చే పిలుపుకు స్పందిస్తూ సేవా కార్యక్రమాలు చేపడుతునే పలు సందర్భాల్లో పేదలకు దుప్పట్ల పంపిణీ, వృద్ధాశ్రమాల్లో అన్నదానాలు నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా మెక్కలు నాటడాన్ని ఉద్యమంలా ప్రారంభించారు. ఇటీవల విజయవాడను కుదిపేసిన వరదల్లో ప్రెస్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ద్వారా వరద బాధితులకు నిత్యాసరాలు, భోజనం, మంచినీటి బాటిల్స్ పంపిణీ చేశారు.

### జర్నలిజం అంటే సేవకు ప్రతిరూపం

ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట అధ్యక్షులు అధ్యక్షులు అడపా అశోక్ కుమార్, సెక్రటరీ షేక్ దరియావలి సభ్యులు జర్నలిజాన్ని కేవలం వృత్తిగా కాకుండా, సేవారూపంగా తీసుకుని, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, తన సామర్థ్యాల మేరకు వారి జీవితాల్లో మార్పును తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాడు.వీళ్ళ ఈ సేవా దృక్పథం నేటి యువ జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలుస్తోంది.ఈ పురస్కారం కేవలం ఒక గౌరవమే కాదు, జర్నలిజం అంటే కేవలం వార్తలు రాయడం మాత్రమే కాదని, అది సమాజానికి చేయూత ఇచ్చే ఒక శక్తివంతమైన సాధనమని అందరికీ తెలియజెప్పే గుర్తింపుగా నిలుస్తుంది. ఈ సందర్భంగా అడపా అశోక్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు పలు సందర్భాల్లో ఇచ్చే ఉపన్యాసాలే తనకు ప్రేరణ అని తెలిపాడు.తన సంఘ సభ్యుల సహకారంతోనే ఈ సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. అనంతరం సెక్రటరీ దరియా వలి మాట్లాడుతూ సేవ చేయడం గొప్ప వరమని అది మా అధ్యక్షులు సహకారం మరియు సభ్యుల సహకారంతో పేదవారికి తమ వంతు సహాయం చేస్తున్నామని తెలిపారు రాబోవు రోజుల్లో కూడా ఇలానే మా సహకారం పేద ప్రజలకు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని అడపా అశోక్ కుమార్ తన సేవా మార్గంలో

## కాటంరాజు స్వామి తిరుణాలలో
# పాల్గొన్న :డాక్టర్ లలిత్ సాగర్

దర్శి(ప్రశ్న న్యూస్ )బట్టువారి పల్లె గ్రామంలో కాటంరాజుస్వామి వారి తిరణాల సందర్భంగా



తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ లలిత్ సాగర్ గ్రామమునకు చేరుకొని కాటంరాజు స్వామివారికి పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ లైటింగ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఒంగోలు పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పులిమి ఎల్లయ్య, బట్టువారిపల్లె గ్రామ టిడిపి నాయకులు , మండలంలోని టిడిపి నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, క్లస్టర్ అంకయ్య, కర్నా శ్రీను, వివిధ హెూదాలో ఉన్న టిడిపి నాయకులు జనసేన నాయకులు పుప్పాల పాపారావు, మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకలో పాల్గొన్న
# కౌడే మహేష్ కురుమ



మేడ్చల్( ప్రశ్న న్యూస్) మేడ్చల్ పట్టణంలోని రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద,మసీద్ ల వద్ద ప్రార్థనలు జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తదితర మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ శ్రేణులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ మాసమంతా ముస్లిం సోదర,సోదరీమణులు అత్యంత భక్తి శ్రద్ధలతో కఠోర దీక్షలు చేసి చివర రోజైన నేడు రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారన్నారు. మత సామరస్యానికి, భక్తి భావానికి ప్రతీకైన రంజాన్ మనలో క్రమశిక్షణ, దాతృత్వం, సోదర భావాన్ని పెంపొందించి కొత్త ఉత్సాహాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ రంజాన్ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనారిటీ నాయకులు మహమ్మద్ సయ్యద్ లాయక్ ఆలీ, పాషా, షేక్ ఇబ్రహీం, సయ్యద్ అఖిల్, మహమ్మద్ షాకీర్, జావీద్, రంజు, ఆమీర్, సల్మాన్, సమీర్, అర్శద్, గోరు, అన్ను, అఫిజ్ ముస్లిం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## దానం... సేవా స్ఫూర్తి కి

# ప్రతీకగా రంజాన్ పండుగ

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్
- రంజాన్ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** పవిత్ర రంజాన్ పండగను పురస్కరించుకొని వేములవాడ పట్టంలోని ఈద్గా వద్ద వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సోమవారం రంజాన్ వేడుకలకు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలతో ప్రార్థనలు చేశారని, రంజాన్ పండగ దానం, సేవా స్ఫూర్తి వంటి అత్యున్నత విలువలకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. త్యాగం, కరుణ, శాంతి ,ప్రేమ, సామరస్యాన్ని చాటే రంజాన్ పండుగను క్రమశిక్షణతో ,ప్రశాంతంగా జరుపుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి దిశగా సాగుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నామని, ముస్లిం సమాజ అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఢిల్లీలో నిర్వహించే “బీసీ ల పోరు గర్జన”ను

# విజయవంతం చేయాలి

- దేశ వ్యాప్తంగా కులగణనను నిర్వహించాలి
- కేంద్ర ప్రభుత్వానికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ చట్టాన్ని ఆమోదించి “షెడ్యూల్ 9”లో చేర్చాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్



వేములవాడ, (ప్రశ్న న్యూస్) కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం వేములవాడ పట్టణంలో ఏప్రిల్ రెండవ తేదీన ఢిల్లీలోని జంతర్ మంతర్లో నిర్వహించే “బీసీల పోరు గర్జన” గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే బీసీల సంక్షేమం కోసం కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కులగణన నిర్వహించి రాష్ట్రంలో బిసిల రిజర్వేషన్ల పెంపు పై ముందడుగు వేశారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగణన ద్వారా బీసీల జనాభా 56.37 శాతం ఉందని లెక్క తేర్చడం జరిగిందని తెలిపారు.దేశవ్యాప్తంగా దేశ సంపద అన్ని వర్గాల ప్రజలకు అందాలని దృఢ సంకల్పంతో రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర నిర్వహించారని అనాడు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగిందని ఇలాంటి చారిత్రాత్మక సమయంలో అందులో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం బీసీ ల గణన చేపట్టదు...రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలుపదని అన్నారు.కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదింపచేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరు గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కొండ మైసమ్మ జాతరలో...బీఆర్ఎస్ నేత చల్మెడ



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గం, కోనరావుపేట మండల కేంద్రంలోని కొండ మైసమ్మ జాతరకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గం ఇంఛార్జి చల్మడ లక్ష్మీనరసింహారావు హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ముందుగా గ్రామస్తులు, నాయకులు స్వాగతం పలికారు. అనంతరం మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు తీశారు. వారి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, బండ నర్సయ్య, మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, చంద్రయ్యగౌడ్, సంతోష్, గోపు పర్శరాములు, శ్రీనివాస్, రత్నాకర్ రెడ్డి, గొట్టే లక్ష్మణ్, శివతేజ, తదితరులు ఉన్నారు.

## తమ్మల ఉప ప్రధాన అర్చకులు కట్కూరి వెంకన్నను వరించిన ఉగాది పురస్కారం

- నగదు రూ.10,116 వేలు,మెమొంటో అందజేత



వేములవాడ,(ప్రశ్న న్యూస్) విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని పలు ఆలయాల అర్చక స్వాములకు పండిత సన్మానం చేసి ఉగాది పురస్కారాలు అందజేశారు.ఈ నేపథ్యంలో రాజన్న ఆలయంలో తమ్మల ఉప ప్రధాన అర్చకులు కట్కూరి వెంకన్నకు దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్ శాలువాతో ఘనంగా సన్మానించి, రూ.10,116 నగదు ప్రోత్సాహకం,మెమొంటో అందజేశారు.ఈ నేపథ్యంలో ఆలయ ఉద్యోగులు, పట్టణ పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి,అభినందనలు తెలియజేశారు.

# వేములవాడ ఆలయ ఆవరణలో పంచాంగ శ్రవణం

- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్ చేతులమీదుగా పండితులకు ఘన సన్మానం







వేములవాడ,(ప్రశ్న న్యూస్) శ్రీ విశ్వావసునామ తెలుగు సంవత్సరం,ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం ఆవరణ ఓపెన్ స్లాబ్ లో ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు చంద్రగిరి శరత్ శర్మ ఈ సంవత్సరం జరగబోయే తిథి,వార,నక్షత్ర, రాశి, ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై, ఆలయ అర్చకులను,పండితులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు, పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సంక్షేమాభివృద్ధికి

# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విశేష కృషి

- ప్రజలు,విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు
- రూ.76 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి
- వేములవాడ జనాభా కనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తాం
- కనీస వసతుల కల్పనకు 28 వార్డులకు రూ.10 లక్షల చొప్పున నిధులు
- ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్
- 1.36 కోట్ల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్, సీసీ రోడ్డు,డ్రైనేజ్ నిర్మాణాలకు భూమిపూజ
- హాజరైన జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా





వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వెల్లడించారు. ప్రజలు,విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు.సోమవారం వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు.

**- భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు...**

వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు.భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ.47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు. రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని విప్ వెల్లడించారు.రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణానికి కొత్త శోభను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు, అలాగే జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు.నిర్వాసితులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు.
గతంలో మళ్ళిపోయిన రూ.20 కోట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ధి పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు.వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని,
అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించుకునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.
రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించబోతున్నామని ప్రకటించారు.మూల వాగులో గుడి చెరువులో మురుగునీరు కలువకుండా ఇప్పటికే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు.రూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, రూ.80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సాగరం వెంకట స్వామి,మున్సిపల్ కమీషనర్ అన్వేష్,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం

-వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్



మంథని( ప్రశ్న న్యూస్) నడకతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. ఆదివారం తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత దైనందిన జీవితంలో ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపిస్తూ అనేకమంది అనారోగ్యానికి లోనవుతున్నారని ఆరోగ్యంగా ఉంటేనే మనిషి జీవితం సజావుగా సాగుతుందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకొని ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి, బూరెలు సబ్యులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాకార్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాంపెల్లి రమేష్, గౌరవ అధ్యక్షులు రావికంటి మనోహర్, కొమురోజు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఇసంపల్లి కొమురయ్య, వేల్పుల గట్టయ్య, సహాయ కార్యదర్శులు కుక్కడపు రామ్మూర్తి, చిట్టిమెల్ల సంతోష్, కోశాధికారి చిలువేరి సతీష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంధం ఆంజనేయులు, ఆర్గనైజింగ్ సహాయ కార్యదర్శి విష్ణు భక్తుల రఘు, తాటి సమ్మయ్య గౌడ్, క్రీడా కార్యదర్శి మూడెత్తుల సమ్మయ్య, సాంస్కృతిక కార్యదర్శి లక్కాకుల నాగరాజు, గౌరవ సలహాదారు కర్రు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, , ఎం ఎస్ రెడ్డి, మల్లారెడ్డి, జర్నలిస్ట్ లు పోతరాజు సమ్మయ్య, బర్ల సంపత్, దాసరి రాజేశం, సదానందం తో పాటు ఓపెన్ జిమ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

# తెలియజేసిన ఎంపీ పెమ్మసాని

- రంజాన్ నియమాల ద్వారా ఎన్నో నేర్చుకోవచ్చు పెమ్మసాని
- ముస్లింలతో కలిసి ఈద్గా ప్రార్థనలో పాల్గొన్న పెమ్మసాని



గుంటూరు (ప్రశ్న న్యూస్)పవిత్ర రంజాన్ మాస ఉపవాసం, నియమ నిష్ఠలకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముస్లిం సోదర, సోదరీమణులు పాటించే ఉపవాస దీక్షల వల్ల పేదవాడి ఆకలి ఇబ్బందిని అందరూ తెలుసుకునే అవకాశం ఉంది. కోపం, ఆవేశం, స్వార్థం అనే ఎన్నో దుర్గుణాలను మనిషికి ఎలా దూరంగా ఉంచాలి అనేది ఈ రంజాన్ పవిత్ర మాసం స్పష్టం చేస్తుంది.’ అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరులోని రమేష్ హాస్పిటల్, ఆంధ్ర ముస్లిం కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన ఈద్గా ప్రార్థనలకు ఆయన హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేసిన అనంతరం పెమ్మసాని కి మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆశీర్వాదం అందజేశారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ కఠోర ఉపవాస దీక్షలను ముగించుకొని పవిత్ర రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు.

# దొంగ బాబాల ఉచ్చులో బడా నాయకులు

## దొంగ బాబాలకు తోడు అవుతున్న లంగా నాయకులు
## దేశంలో సామాన్యులను పీడిస్తున్న దొంగ బాబాలు

హైదారాబాద్(ప్రశ్న న్యూస్) జనంలో అంధవిశ్వాసాలు పెరుగుతూ మూఢ నమ్మకాలతో అతలాకుతులమవుతున్న్ ప్రస్తుత తరుణంలో రాజకీయ నేతలు కూడా బాబాల వెంట ఉండి అండదండాలు అందిస్తున్న వారు కొందరైతే, మరికొందరు బాబాల పాపాల పాద దూళి కోసం పరితపిస్తున్నారు. నలుగురికి ఆదర్శంగా ఉండవలసిన నాయకులు తమ స్వార్ధం కోసం బాబాలతో దోస్తాన్ చేస్తూ తమ అవినీతి అక్రమాలను ఆశ్రమాల ద్వారా తీర్చుకోవడం ప్రస్తుత తరుణంలో సర్వసాధారణంగా మారింది.

### దేశంలో సామాన్యులను పీడిస్తున్న దొంగ బాబాలు

భక్తి ముసుగులో మహిళలపై అఘాయిత్యాలకు, అరాచకాలకు పాల్పడిన రేపిస్ట్ బాబాలు జైలు ఊచలు లెక్కించిన కొందరి తీరు మారడం లేదు. భక్తి, సంప్రదాయాల ముసుగులో అనైతిక కార్యకలాపాలకు పాల్పడే ఈ బాబాల విషయంలో ప్రజలు జాగ్రతగా ఉండాలి. దేశంలో సామాన్యులను పీడిస్తున్న దొంగ బాబాలు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్నారు. వీరిని కట్టడి చేయడంలో సంబంధించిన శాఖలు పూర్తిగా విఫలమవుతున్నాయి. చాలా వరకు ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుడు సందేహాలతో కొంతమంది బాబాలు నల్లధనం తరలింపు కోసమే నాయకులతో కలిసి పనిచేయడం సర్వసాధారణంగా మారింది. దేశంలోని ప్రజలు మూడవిశ్వాసాల పేరుతో దోపిడీకి గురి అవుతున్నారు.

### దొంగ బాబాల ఉచ్చులో బడా నాయకులు

దొంగ బాబాల మాయ మాటలకు బడాబడా నాయకులు సైతం ఆకర్షితులు అవుతుండడం బహిర్గతం అవుతుంది. బాబాల పాపాల పాదాల ముందు వంగి వంగి దండాలు పెడుతున్నారు కొందరు నాయకులు. రాజకీయ నేతలు కూడా పాపాల వెంట ఉండి అండదండలు అందిస్తున్నారు. దొంగ బాబాల పలుకుబడిని, జనంలో అంద విశ్వాసాన్ని పెంచుతున్నారు. రాజకీయ నాయకులే బాబాల పాదాల వద్ద వంగి దండాలు పెడుతుంటే సామాన్య ప్రజలు అటువైపు వెళ్ళకుండా ఎలా ఉండగలుగుతారు. వీరి మూడ విశ్వాసాలే ఇప్పుడు దేశానికి శాపంగా మారాయి. బాబాల ముసుగులో లైంగిక దాడులు, భూ కబ్జాలు, హత్యలు చేస్తూ ఎంతోమంది జైలు జీవితం అనుభవించిన దొంగ బాబాలు కూడా మళ్ళీ భక్తి ముసుగులో ప్రజల మూఢనమ్మకాలపై నడియాడుతూ సంపన్నులుగా మారుతున్నారు. కొంతమంది బాబాలకు ట్రస్టులు ఉండడంతో నాయకుల బ్లాక్ మనీని వైట్ మనీ గా మార్చడంతో పాటు ఇతర దేశాలకు ఈ బాబాల ఆశ్రమాలు తోడ్పడుతున్నాయి



అందుకోసమే నాయకులు బాబాలకు వంగి వంగి దండాలు పెడుతూ బయటికి భక్తి రూపం చూపిస్తున్న లోపట మాత్రం ధనంతో ముడిపడి ఉండడం సర్వసాధారణంగా మారింది. ప్రజల ధన, మాన, ప్రాణాలను సైతం అవలీలగా తీస్తూ దేశంలో దేవుళ్ళగా చలామణి అవుతున్నారు ఈ దొంగ బాబాలు.

# ప్రజలకు జగన్‌పై పెరుగుతున్న వ్యతిరేకత

## - ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదంటూ మండిపాటు
## - బెంగళూరులో సేద తీరడమేనా నాయకుడి లక్షణం

**అమరావతి (ప్రశ్న న్యూస్)** వైసీపీ అధినేత వైఎస్ జగన్ దూరంగా ఉండటం పార్టీ క్యాడర్ ను నిరాశలోకి నెడుతుంది. తాము కష్టాల్లో ఉంటే జనంలోకి రావాల్సిన జగన్ ఇప్పటి వరకూ బయటకు రాకుండా కాలయాపన చేయడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. వరసగా తమపై కేసులు నమోదవుతుండటంతో పాటు, ప్రశ్నించిన వారిని లోపల పడేస్తున్నా జగన్ మాత్రం బెంగళూరులో సేదతీరటం ఏంటని క్యాడర్ ప్రశ్నిస్తుంది. సంక్రాంతి తర్వాత జనంలోకి వస్తానన్న జగన్ మూడు నెలలు దాటుతున్నా ఇంకా జనంలోకి రాకుండా పొరుగు రాష్ట్రంలోనే విశ్రాంతి తీసుకోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. కీలక నేతలు కూడా వరసగా అరెస్ట్ లు అవుతున్నా కేవలం ఓదార్చడం మినహా పట్టించుకోకుండా కర్ణాటకలో కూర్చోవడమేంటని నిలదీస్తున్నారు.

### - ఏడాది కావస్తున్నా..

ఎన్నికలు జరిగి ఏడాది కావస్తుంది. ఇక పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవాల్సిన అవసరం జగన్ కు ఉంది. 2019 ఎన్నికల్లో ఓటమి తర్వాత చంద్రబాబు చేతులు ముడుచుకుని కూర్చోలేదు. వెంటనే ఓటమి నుంచి తేరుకుని ఆయన జిల్లాల బాట పట్టారు. కానీ జగన్ మాత్రం ఎన్నికలు జరిగి ఏడాది గడుస్తున్నా అడపా దడపా తాడేపల్లికి వచ్చి వెళ్లడం మినహా జిల్లాలకు రావడం లేదన్న విమర్శలు సొంత పార్టీ నుంచి వినపడుతున్నాయి. అసలు పార్టీని బలోపేతం చేసే ఉద్దేశ్యం జగన్ కు ఉందా? లేదా? అని కూడా కొందరు నిలదీస్తున్నారు. కొన్ని చోట్ల ఘర్షణలు జరుగుతున్నాయి. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లోకల్ లీడర్స్ గట్టిగా నిలబడిన వారికి ఒక అభినందన పత్రికాముఖంగా పెట్టడం తప్ప వారిని కలిసేందుకు ప్రయత్నం చేయడం లేదని అంటున్నారు.

### - జెండా మోసిన వారిని..

స్థానిక సంస్థల్లో గెలిచిన ఆనందాన్ని కూడా తమతో పంచుకోవడం లేదని వారు బాధపడిపోతున్నారు. అనేక చోట్ల ప్రలోభాలు పెడుతున్నా అన్నీ తట్టుకుని పార్టీ జెండాను పట్టుకుని నిలబడ్డ తమకు అండగా నిలవాల్సిన సమయంలో జగన్ ఇలా వ్యవహరించడంపై తప్పుపడుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వరసగా దాడులు, కేసులు నమోదవుతున్నాయని, అనేక పింఛన్లు తొలగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం కనిపించడం లేదని వారు వాపోతున్నారు. ఈ సమయంలో సంక్రాంతి తర్వాత అని ఒకసారి, ఉగాదికి అని మరోసారి ఇలా వాయిదాలు వేసుకుంటూ జగన్ కాలయాపన చేస్తున్నారన్న విమర్శలు క్యాడర్ నుంచి ఎక్కువగా వినిపిస్తున్నాయి.

### - ఇదే మంచి సమయం అంటూ..

వైఎస్ జగన్ వయసులో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ఏప్రిల్, మే నెల నుంచి కొన్ని కీలక హామీలు అమలు



కానున్నాయి. ఈ లోపు జనం బాట పడితే రెస్పాన్స్ బాగా వస్తుందని, ప్రజలు కూడా వైసీపీకి అండగా నిలుస్తారని, క్యాడర్ లోనూ ధైర్యం నెలకొంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. జగన్ వస్తాడని ఎన్ని రోజులు ఎదురు చూడాలంటూ సోషల్ మీడియాలో కొందరు నేరుగానే ప్రశ్నిస్తున్నారు. గత ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించి తిరిగి అక్కడ పార్టీకి పూర్వ వైభవం తేవాలంటే జగన్ బయటకు రావాలని క్యాడర్ కోరుకుంటుంది. కానీ జగన్ మాత్రం కదలడం లేదు.

# కాకాని కోసం సెర్చింగ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** మాజీ మంత్రి, నెల్లూరు వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరు కాలేదు. నెల్లూరు జిల్లాలో క్వార్ట్జ్ అక్రమ తవ్వకం, అమ్మకాల కేసులో ఆయన ఏ4 నిందితుడిగా ఉన్నారు. ఆయనను విచారణకు రావాలని నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు నెల్లూరులోని ఆయన ఇంటికి వెళ్లారు. కానీ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆదివారం ఆయన ఇంటికి నోటీసులు అంటించారు. సోమవారం ఉదయం పదకొండు గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే ఆయన హాజరు కాలేదు. మరో వైపు ఆయన కోసం నెల్లూరు పోలీసులు హైదరాబాద్ వెళ్లారు. హైదరాబాద్ లో ఉన్న ఆయన నివాసానికి వెళ్లినా అక్కడ కూడా ఆయన లేరు. దీంతో మంగళవారం విచారణకు హాజరు కావాలని ఆ ఇంట్లో ఉన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి బంధువుకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు భయంతో అజ్ఞాతంలోకి వెళ్లినట్లుగా తెలుస్తోంది. ఆయన కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది. ఈ లోపు పోలీసులకు కనిపిస్తే అరెస్టు చేస్తారని.. అందుకే ముందస్తు బెయిల్ వచ్చే వరకూ అజ్ఞాతంలో ఉండాలని ఆయన అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. నెల్లూరు జిల్లాలో లీజు ముగిసినా క్వార్జ్ తరలించారని.. రూ.250 కోట్ల విలువైన క్వార్జ్ తరలించారని మైన్స్ అధికారులు గుర్తించారు.

పోలీసులకు ఫి ర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ మంత్రి కాకాణి పేరును ఏ4గా ఎఫ్ఐఆర్‌లో చేర్చాడు. క్వార్ట్జ్ అక్రమాల వ్యవహారంలో ఏ4గా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై 120బీ, 129, 220, 447, 427, 379, 506తో పాటు ఎక్స్‌ప్లోజివ్ సబ్‌స్టెన్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయిన శ్యాంప్రసాద్ రెడ్డి ఏ1 కాగా, ఏ2, ఏ3లుగా పార్టీ నేతలు వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు. ఏ6, ఏ8గా ఉన్న మరో ఇద్దరు నిందితుల్ని అరెస్టు చేసి గూడూరు కోర్టులో హాజరు పరిచగా.. కోర్టు వారికి 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.వైసీపీ హయాంలోనే టీడీపీ నేత సోమిరెడ్డి కేంద్ర మైనింగ్ శాఖకు విచారణకు ఆదేశించాలని ఫిర్యాదు చేశారు.

రూ.250 కోట్లకు పైగా క్వార్జ్ దోచుకుపోయారని ఫిర్యాదు చేశారు. ఆపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో కేసులో పురోగతి కనిపిస్తోంది. ప్రాథమిక దర్యాప్తు చేపట్టిన మైనింగ్ శాఖ అధికారులు సైతం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. ఏ4గా కాకాణి పేరు చేర్చారు. శ్యాంప్రసాద్‌రెడ్డి, వాకాటి శివారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డిలపై గతంలో ఎఫ్ఐఆర్ నమోదు అయింది. హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు.

# 50 మంది మావోలు లొంగుబాటు..

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** ఓ వైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన.. మరోవైపు 50 మంది మావోయిస్టుల లొంగుబాటు.. ఈ రెండింటికి సంబంధం లేకపోయినా.. సమయం ఒకేసారి కావడంతో ఇప్పుడీ విషయం చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలోని పోలీస్ ఉన్నతాధికారుల ముందు 50 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇందులో 14 మందిపై 68 లక్షల రివార్డులు కూడా ఉన్నాయి. దీంతో ఇది తమకు బిగ్ బ్రేక్ త్రూ అని పోలీసులు భావిస్తుండగా.. తమకు తగిలిన బిగ్ షాక్ అనుకుంటున్నారు మావోయిస్టులు. భద్రతా బలగాలు తీసుకుంటున్న చర్యలే ఈ లొంగుబాటుకు కారణం అంటున్నారు ఉన్నతాధికారులు. ఈ మధ్య దండకారణ్యంలో ఎన్‌కౌంటర్లు పెరిగాయి. వరుసగా మావోయిస్టులు మరణిస్తున్నారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డు, బస్తర్ ఫైటర్, స్పెషల్ టాస్క్ ఫోర్స్, అఖీఖఈ, కోబ్రా కమాండోలు ఇలా రకరకాల ఏజెన్సీలు ఇప్పుడు దండకారణ్యాన్ని జల్లెడ పడుతున్నాయి. వరుసగా మావోయిస్టులను మట్టుపెడుతున్నాయి. మరోవైపు నియా నెల్లనార్ పేరుతో గ్రామాల్లో ప్రత్యేక క్యాంప్‌లను ప్రారంభించింది. ఇవి కూడా సత్ఫలితాలను ఇస్తున్నాయని చెబుతున్నారు ఉన్నతాధికారులు. చత్తీస్‌గఢ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటించనున్నారు. రాష్ట్రంలో 33 వేల 700 కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇదే సమయంలో ఈ లొంగుబాట్లు జరిగాయి. మరోవైపు శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులను మట్టుపెట్టాయి భద్రతా బలగాలు.

ఇందులో 11 మంది మహిళలు ఉన్నారు. ఈ ఏడాదిలో 134 మంది మావోయిస్టులను మట్టుపెట్టగా.. ఇందులో 118 మంది బస్తర్ డివిజన్‌లోని వారే. ఇక బస్తర్ రీజియన్‌లోనే ఈ ఏడాది ఏకంగా 792 మంది మావోయిస్టులు లొంగిపోయారు. గతవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 30 మందికి పైగా మావోయిస్టులు చనిపోయిన ఘటన మరువక ముందే.. సుక్మా జిల్లాలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్‌లలో 20 మంది మావోయిస్టులు చనిపోయారు. గోగుండ కొండల ప్రాంతాంలో 15 మంది, ఉపంపల్లి ప్రాంతంలో ఐదుగురు చనిపోయినట్లు సమాచారం.మార్చి 2026 నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేయాలన్నది టార్గెట్. ఇందుకోసం ఆపరేషన్ కగార్ చేపట్టారు.

మాజీ మావోయిస్టులతో కలిసి డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్స్ ఏర్పాటు చేశారు. వీరితో కలిసి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోకి వెళ్లి ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలోనే మావోయిస్టులు, జవాన్ల మధ్య తరుచూ ఎదురు కాల్పులు జరుగుతున్నాయ్. వారం క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 30 మంది మావోయిస్టులు చనిపోయారు.

# పార్టీ అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ అధ్యక్షతన అనంతగిరిలో కార్యవర్గ సభ్యుల సమావేశం

- కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను ప్రతి గడపకు తీసుకుని వెళ్లాలి
- కార్యవర్గ సభ్యులకు సూచించిన ఎంపీపీ శెట్టి నీలవేణి.



అనంతగిరి (ప్రశ్న న్యూస్ )అరకులోయ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆదేశాల మేరకు మండలం లోని కార్యవర్గ సభ్యుల పరిచయ కార్యక్రమం వైఎస్సార్సీపీ మండల అధ్యక్షులు కొర్రా సూర్యనారాయణ అధ్యక్షతన సోమవారం అనంతగిరి హరిత రిసార్ట్ ఆవరణలో జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ శెట్టి నీలవేణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలను, జరుగుతున్న నష్టాన్ని ప్రతిగడపకు వివరించాల్సిన బాధ్యత ప్రతీ వైఎస్ఆర్సిపి కార్యకర్తలపైన ఉందని అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి కార్యవర్గ సభ్యులకు సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందడంతో పాటు సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ వంటి వాటి వల్ల పరిపాలన గ్రామస్థాయిలో జరిగేదని ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో పథకాలు అందక సర్టిఫికెట్లకు సైతం కార్యాలయాల చుట్టూ తిరిగే దుస్థితి నెలకొందని ఈ పరిస్థితిని ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిని చెప్పడంతో పాటు ప్రస్తుత ప్రభుత్వ హయాంలో లోటుపాట్లను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని సూచించారు. ఈ సమావేశంలో కొర్రా సూర్యనారాయణ మాట్లాడుతూ వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ పార్టీ కోసం పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి పని చేయాలని గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు లో కార్యవర్గ సభ్యులు చొరవ తీసుకొని ప్రతి గ్రామంలోని వైఎస్ఆర్సిపి కమిటీ సభ్యుడు ఉండే విధంగా చూడాలని స్థానిక సర్పంచులు ఎంపీటీసీల సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పినకోట సర్పంచ్ శిరగం గణేష్, కొండిభ నాయకులు సుబ్బారావు,24 పంచాయతీలకు చెందిన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# దిల్లీ పోరు గర్జనకు దిల్లీకి కదిలిన తెలంగాణ బీసీలు

**సోమవారం దేశ రాజధానికి బయలుదేరిన బీసీల స్పెషల్ ట్రైన్**

**భారీగా హాజరు కానున్న మహిళలు**

**బీసీ బిల్లు, మహిళల హక్కుల సాధన కోసం ధర్నా**



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం, తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకులు దిల్లీకి పయనం అయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక రైలులో చర్లపల్లి నుంచి న్యూదిల్లీ పయనం అయ్యారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్రంలోని అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 2న బుధవారం నాడు దిల్లీ కేంద్రంగా భారీ ధర్నాకు దిగనున్నారు. తెలంగాణ బీసీ ప్రజలకు విద్య , ఉద్యోగ , రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలుపాలని , ఇందుకు కేంద్రం సహకరించాలని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు మణి మంజరి డిమాండ్ చేశారు. ఈసారి వందలాది మహిళలు తెలంగాణ నుంచి దిల్లీకి ప్రత్యేక రైలులో బయలుదేరారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

- రైల్వే స్టేషన్ వద్ద అలయ్ బలయ్ కార్యక్రమం ఏర్పాటు




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఈ ప్రపంచంలో సర్వ మతాల సారాంశం ఒక్కటేనని, సర్వ ధర్మాలు జీవకోటి పరిరక్షణ కోసం తోడ్పాటును అందిస్తాయని అన్నారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం రైల్వే స్టేషన్ వద్ద రంజాన్ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు జిడ్డి ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. పేదలను ఆదుకోవడం, దానధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఊకంటి గోపాల్ రావు, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, కోనేరు పూర్ణ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నియోజకవర్గ అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఐఎన్టియూసి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, కేకే శ్రీను, రైల్వే బోర్డు మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, సుందర్ రాజ్, మసూద్, తలుగు అనిల్, పల్లపు వెంకటేశ్వర్లు, బాల పాసి, యూత్ కాంగ్రెస్ శ్రేణులు, కాంగ్రెస్ నాయకులు,

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588